# వేదాంత పరిభాష

(అర్థ వివరణలతో – వేదాంత విజ్ఞానం మరియు వివిధ మత ప్రవక్తల,
మహనీయుల, దర్శనముల, సంక్షిప్త పరిచయ గ్రంథము)


సంకలనం

**కళానిధి సత్యనారాయణ మూర్తి**

విశ్రాంత న్యాయశాఖ కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

**సంపాదకుడు**

"సంస్కృత మిత్ర", "వాచస్పతి", "సంస్కృత సేవావ్రతి"

**డా॥ రేమెళ్ళ అవధానులు**

M.Sc.(Nuclear Physics), M.A.,Ph.D. (Sanskrit), M.A., Ph.D. (Jyotisha), D.Litt (Hon)
Dy. Director (Computers) (Retd)., NIMS, Hyderabad.



**శ్రీ వేదభారతి**

**హైదరాబాద్**

**2017**

# వేదాంత పరిభాష

## కళానిధి సత్యనారాయణ మూర్తి

**ప్రథమ ముద్రణ :**

కాపీరైట్ : రచయిత / శ్రీ వేద భారతి

వెల : **రూ.** 250/–

ప్రతులకు :

**1. శ్రీ వేదభారతి**

H - 34, Madhuranagar, Hyderabad - 500 038.
Cell : 98494 59316
e.mail : shrivedabharathi@gmail.com
www.shrivedabharathi.in

**2. Sri K.S.N. Murthy,**

D - 118, Madhuranagar, Hyderabad - 500 038.
Ph.: 040-23810590, Cell : 94902 95269
E-mail : smkalanidhi@gmail.com

ముద్రణ :

# వేదాంత పరిభాష

(అర్థ వివరణలతో - వేదాంత విజ్ఞానం మరియు వివిధ మత ప్రవక్తల,
మహనీయుల, దర్శనముల, సంక్షిప్త పరిచయ గ్రంథము)


సంకలనం

**కళానిధి సత్యనారాయణ మూర్తి**

విశ్రాంత న్యాయశాఖ కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

**సంపాదకుడు**

"సంస్కృత మిత్ర", "వాచస్పతి", "సంస్కృత సేవావ్రతి"

**డా॥ రేమెళ్ళ అవధానులు**

M.Sc.(Nuclear Physics), M.A.,Ph.D. (Sanskrit), M.A., Ph.D. (Jyotisha), D.Litt (Hon)
Dy. Director (Computers) (Retd)., NIMS, Hyderabad.



**శ్రీ వేదభారతి**

**హైదరాబాద్**

**2017**

# వేదాంత పరిభాష

## కళానిధి సత్యనారాయణ మూర్తి

**ప్రథమ ముద్రణ :**

కాపీరైట్ : రచయిత / శ్రీ వేద భారతి

వెల : **రూ.** 250/-

ప్రతులకు :

**1. శ్రీ వేదభారతి**

H - 34, Madhuranagar, Hyderabad - 500 038.
Cell : 98494 59316
e.mail : shrivedabharathi@gmail.com
www.shrivedabharathi.in

**2. Sri K.S.N. Murthy,**

D - 118, Madhuranagar, Hyderabad - 500 038.
Ph.: 040-23810590, Cell : 94902 95269
E-mail : smkalanidhi@gmail.com

ముద్రణ :

# తొలిపలుకు

ప్రతీ శాస్త్రానికి కొన్ని సాంకేతిక పదాలుంటాయి. ఈ పదాలు మనం సామాన్యంగా నిత్య వ్యవహారంలో ఉపయోగించే పదాలు కావచ్చు లేక ఆ పదాలు కేవలం సంబంధిత శాస్త్రానికి మాత్రమే పరిమితమైనవి కావచ్చు. అలాగే వేదాంతంలో మనం నిత్యవ్యవహారంలో ఉపయోగించే పదాలనే మరొక అర్థంలో ఉపయోగిస్తారు. ఉదాహరణకు 'ఉపాధి' అనే పదం యొక్క సామాన్యార్థం ఏదో ఒక వృత్తి – జీవనోపాధి కాని వేదాంతంలో దీనర్థం పూర్తిగా వేరైనది – జీవాత్మను ప్రభావితం చేసి తాను జడమైన దేహం కంటె వేరైన చైతన్య తత్త్వం అని గ్రహించలేకుండా చేసే శరీరాన్నే ఉపాధి అని వేదాంతంలో అర్థం. ఇక కొన్ని పదాలు తత్త్వశాస్త్రానికే పరిమితమైనవి. 'ప్రాగ్భావము' అనే పదం మనం నిత్యవ్యవహారంలో వాడం. ఆ పదం వైశేషిక దర్శనానికి మాత్రమే పరిమితమైనది.

ఇలాంటి పదాలు ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, షడ్దర్శనాలు, వాటి మీద వ్యాఖ్యానాలు, త్రిమతాల మీద ఆయా సిద్ధాంతకర్తల రచనలలోను ఉంటాయి. ఇవన్నీ భారతీయ తత్త్వశాస్త్రానికి సంబంధించిన సారస్వతంలోనివే. ఈ సారస్వతం అతి విస్తృతమైనది. సాంకేతిక పదభూయిష్టమైనది. మరి భారతీయతత్త్వశాస్త్ర గ్రంథాధ్యయనం చేసేవారికి సామాన్య పదాలు ఏ అర్థంలో ఉపయోగించారో, దానికి సంబంధించిన సాంకేతిక పదాలు ఏ అర్థంలో ప్రయోగించారో తెలసికోకపోతే ఆయాగ్రంథంలోని విషయం సమగ్రంగా అర్థం కాదు.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్వోక్త భారతీయతత్త్వ శాస్త్ర గ్రంథాలలోని ప్రత్యేకార్థంలో ఉపయోగించిన సామాన్య పదాలను, కేవలం ఆయా శాస్త్రాలకే పరిమితమైన సాంకేతిక పదాలను యథాశక్తిగా సేకరించి వాటి అర్థాన్ని ఈ సంకలన గ్రంథంలో వివరించాను. ఇది నా తొలి ప్రయత్నం మాత్రమే. సమగ్రంగా అన్ని పదాలు సేకరించగలిగాననిగాని, ఆయా పదాలకు నేనిచ్చిన అర్థమే సరియైనదని, సమగ్రమైనదని గాని అనే సాహసం నేను చెయ్యటం లేదు. కారణం పండిత లోకం అపారమైనది, ఆయాశాస్త్రాలలో ప్రత్యేక పరిశ్రమ చేసిన నిష్ణాతులైన ఉద్ధండ పండితులు మనదేశంలో అనేకమంది ఉన్నారు. అలాంటి వారు పరిశీలించి ఇంకా చేర్చవలసిన

కొత్త పదాలను సూచించినా, నేనిచ్చిన అర్థంలో ఏమైన లోపం ఉన్నా, సూచిస్తే ధన్యవాదాలతో స్వీకరిస్తాను.

శ్రీ వేదభారతి లోగడ ప్రచురించిన 'వేదశాస్త్రాల సంక్షిప్త పరిచయం' (సంకలనం: డా॥ రేమెళ్ళ అవధానులు) అనే చిన్న గ్రంథంలో నుండి కొన్ని పదాలను వారి అనుమతితో ఇందులో చేర్చాను. వారికి నా ధన్యవాదములు.

తెలుగు బాషలో ఇలాంటి ప్రయత్నం ఇదివరలో ఎవరూ చేసినట్లు కనిపించడంలేదు. ఇది తొలి ప్రయత్నం అని నేననుకుంటున్నాను. పండితలోకం ఆదరించి ఈ గ్రంథం ఇంకా సమగ్రం కావడానికి తగు సూచనలనిచ్చి నా కృషిని ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

ఈ పుస్తకానికి దయతో సంపాదకత్వం వహించిన 'సంస్కృత మిత్ర' డా॥ రేమెళ్ళ అవధానులు గారికి ధన్యవాదములు. వారే నాకు అన్ని రచనలలోను స్ఫూర్తి ప్రదాతలు. వేద విజ్ఞానానికి, భారతీయ గణిత శాస్త్ర విజ్ఞానానికి, భారతీయ సంస్కృతికి, శ్రీ వేదభారతి ద్వారా, స్వీయ రచనల ద్వారా వారు చేయుచున్న సేవ అనిర్వచనీయము, అత్యంత శ్లాఘనీయము.

ప్రాథమిక దశలో ఈ పుస్తకాన్ని క్షుణ్ణంగా చదివి, అనేక ముద్రారాక్షసాలను సవరించి, చక్కటి సూచనలిచ్చిన శ్రీ కందుకూరి వీర వెంకట సత్యనారాయణ గారికి, నా మేనల్లుడు చి॥ మట్టె రఘోత్తమ్‌కి ఈ పుస్తకాన్ని ఎంతో శ్రమకోర్చి చక్కగా డి.టి.పి. చేసిన చి॥ అచ్యుతుని ప్రసన్న కుమార్ గారికి నా ధన్యవాదములు.

**సంకలనకర్త**